విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 11 జనవరి 2025 8 పేజీలు

పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

- ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర బ్యూరో- పల్నాడు జిల్లా : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలను పంపిణీ చేసి ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరుతూ ముప్పాళ్ల ఆధ్వర్యంలో మహిళలు పెద్దఎత్తున పార్టీ జెండాలతో ప్రదర్శనగా వెళ్ళి తహశీల్ధార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలందరికీ పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని మెరక ప్రాంతంలో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం కల్పించి పంపిణీ చేయాలని, ప్రస్తుతం పెరిగిన గృహ నిర్మాణ సామాగ్రి ధరల ప్రకారం ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు సెంటు స్థలం పంపిణీ చేసిందని, ఆ స్థలంలో పేదలు ఎలా ఇల్లు నిర్మించుకుంటారని ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇళ్లలో బాత్‌రూమ్‌లు సెంటు కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్నాయని ఎద్దేవాచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ప్రభుత్వం పేదలకు సెంటు స్థలాన్ని కేటాయించడాన్ని తీవ్రంగా విమర్శించి తాము అధికారంలోకి రాగానే పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పంపిణీ చేస్తామని, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, మిగతా 2 లో ...

'విశాలాంధ్ర'ను ఆదరించాలి

2లో

పోరాటం ఆగదు

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శుక్రవారం రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ కార్యాలయాల వద్ద సిపిఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వినుకొండ పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు వారి వారి ఇంటి స్థలాల కొరకు అర్జీలు తీసుకొని వచ్చి స్థానిక తహసీల్దార్‌కి సిపిఐ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ నేతలు మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే పంపిణీ చేయాలని ఇంటి నిర్మాణమునకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్రంలో ఇల్లు లేని ఇళ్ల స్థలాలు లేని పేద ప్రజలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇస్తానని ఇంటి నిర్మాణమునకు నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని ముఖ్యమంత్రి వాగ్దానం చేసి ఉన్నారు. కానీ ఇంటి నిర్మాణమునకు ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రూపాయలు చాలవు ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఒకదాని వెంట ఒకటి వెంటనే అమలు చేయాలని ముందుగా మిగతా 2లో ...

ఇళ్ల స్థలాల ఉద్యమం అనివార్యం

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర - విజయవాడ : పేదల ఇళ్ల స్థలాలపై కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని,, ప్రజా ఆగ్రహం కట్టలు తెచ్చుకుంటే దిగిరాక తప్పదనే విషయం గుర్తుంచుకోవాలని.. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసే పనిలో ప్రభుత్వం ఉండాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఇళ్ల స్థలాల సమస్యపై సీపీఐ, వ్యవసాయం కార్మికం సంఘం సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా తహశీల్దార్లకు అర్హులైన పేదలు వ్యక్తిగత అర్జీలు సమర్పించే కార్యక్రమం చేపట్టింది. ఈ ఇందులో భాగంగా జిల్లాలోని గన్నవరం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో పుట్టిన ప్రతి పేదవాడు నివసించడానికి ఇళ్లు, ఆహారం, వస్త్రాలు కనీస వసతలు కల్పించాల్సిన భాధ్యత పాలకులపై ఉందని ప్రాథమిక సూత్రాలు నిర్దేశించాయని గుర్తు చేశారు. స్వాతంత్య్రం వచ్చి 77సంవత్సరాలైన పేదలు మరింత పేదలుగాను, ధనికులు మరింత ధనవంతులుగా మిగతా 2లో ...

ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - తిరువూరు : పేదలకు ఇళ్ల స్థలాలు, సాగుభూములు ఇవ్వాలి తిరువూరులో సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ అధ్యక్షతన శుక్రవారం ఇల్లు లేని నిరుపేదలకు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కుటమి ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తిరువూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఇళ్ల స్థలాలకు అర్జీలు సమర్పించటం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సొంత ఇల్లు లేక నిరుపేదలు అద్దె ఇంట్లో ఉంటున్నారని మిగతా 2లో ...

పేదలకిచ్చిన హామీ నెరవేర్చే వరకు పోరు

- పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం
- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు జరపాలని, ఇప్పటివరకు తమ పోరు కొనసాగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ స్పష్టం చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో పేదల నుంచి సేకరించిన అర్జీలను గుంటూరు పశ్చిమ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సీపీఐ నాయకులు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి మిగతా 2లో ...

మొదటి పేజీ తరువాయి

పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పేర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తున్న మంత్రి వర్గ సమావేశంలో, టీడీపీ సంస్థాగత సమావేశాలలో సైతం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయింపుపై చర్చ లేకపోవడం విచారకరమని అన్నారు. అడగనిదే అమ్మ అయినా అన్నం పెట్టదనే సామెత ప్రకారం ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ఇంటి స్థలాల పంపిణీ హామీని అమలు చేయమని సీపీఐ డిమాండ్ చేస్తుందని, ఈ మేరకు ఇళ్లు లేని పేదలు పెద్దఎత్తున తరలివచ్చి తహశీల్దార్ కార్యాలయంలో అర్జీలు అందజేశారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే వచ్చే నెలలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో అర్జీలు అందజేస్తామని, సచివాలయాల వారీగా పక్కా ఇళ్ల సాధన కమిటీలను ఏర్పాటు చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కె.వేణుగోపాల్‌రావుకు పేద ప్రజలు అందజేసిన దరఖాస్తులను ముప్పాళ్ల అందజేశారు. అంతకుముందు పట్టణంలోని సీపీఐ కార్యాలయం నుంచి పేద మహిళలతో తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శనతో తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సీనియర్ న్యాయవాది సీహెచ్ ప్రతాప్ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి చక్రవాకం సత్యనారాయణ రాజు, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, పట్టణ పార్టీ కార్యదర్శి వైదన వెంకట్, జక్రం, పెద్దబాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగేశ్వరరావు, అశోక్, బ్రహ్మయ్య, మహిళా సమాఖ్య నాయకులు దేవి, లక్ష్మీ, దీనమ్మ, సౌభాగ్యం, జాన్‌బి, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమం అనివార్యం

పెరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో పార్టీలు, కూటములు ప్రజలకు హామీల వర్షం కురించి ఓట్లు దండుకుని అరచేతిలో స్వర్గం చూపించడం మినహా పేదలకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి 7 నెలలు అయినా సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు అనివార్యమని స్పష్టం చేశారు. గన్నవరం పాపారావు భవన్‌కు ఇళ్ల కోసం పేదలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బ్యానర్లు చేతపట్టుకుని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శనగా మండల రెవిన్యూ కార్యాలయానికి చేరుకుని తహశీల్దారు కట్టా శివయ్యకు వ్యక్తిగత అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి, ఆన్‌లైన్ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండా వీరాస్వామి, టి సుబ్బారావు, స్థానిక నాయకులు గోపాలకృష్ణ, విజయారావు, రంగారావు, యం గోవర్ధన నాగేశ్వరరావు, బోరా సుబ్బారావు, మాన్యం వెంకటేశ్వరమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

'విశాలాంధ్ర'ను ప్రతిఒక్కరూ ఆదరించాలి

(మొదటి పేజీ తరువాయి)

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా : అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు వార్తలను ప్రతిబింబించే విశాలాంధ్ర పత్రికను ప్రతి ఒక్కరూ ఆదరించాలని నరసరావుపేట తహశీల్దార్ కె.వేణుగోపాలరావు అన్నారు. విశాలాంధ్ర పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని తహశీల్దార్ వేణుగోపాలరావు, విశాలాంధ్ర విజ్ఞాన సమితి ఛైర్మన్ ముప్పాళ్ల నాగేశ్వరరావుతో కలిసి శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కార్మికులు, రైతుల పక్షాన పోరాటాలు చేస్తున్న సీపీఐ పార్టీకి అండగా విశాలాంధ్ర పత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి దశాబ్దాలుగా కృషి చేస్తుందని, ప్రతిఒక్కరూ ఈ పత్రికను ఆదరించాలని అన్నారు. ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమకాలిన రాజకీయాలను ఆకళింపు చేసుకుని ప్రజల పక్షాన వార్తలు ప్రచురిస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా విశాలాంధ్ర పత్రిక గత 73 ఏళ్లుగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, సీనియర్ న్యాయవాది సీహెచ్ ప్రతాప్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి చక్రవాకం సత్యనారాయణ రాజు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, పత్రికా ప్రతినిధులు ఏకే మోహన్‌రావు, రమేష్ పాల్గొన్నారు.

హామీ నెరవేర్చే వరకు పోరు

(మొదటి పేజీ తరువాయి)

స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు పట్టణంలోని నిరుపేదలకు రెండు సెంట్లు, గ్రామాల్లోని నిరుపేదలకు మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకొచ్చి ఏడు నెలలు గడిచిన ఆ హామీ నెరవేరలేదన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు జరపాలని డిమాండ్ చేశారు. పెరిగిన గృహ నిర్మాణ సామాగ్రి ధరల రీత్యా రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోవని, రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఆర్థిక సాయం చేస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని కోరారు. తొలుత గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అర్హులైన పేదలను సమీకరించి వారితో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, నగర కార్యవర్గ సభ్యులు జి.సురేష్ బాబు, ఆకిటి అరుణ్ కుమార్, రావుల అంజిబాబు, చల్లా మరియదాస్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, సీపీఐ నగర సమితి సభ్యులు పి.జగన్నాథం, ఇరిగినేని వెంకటేశ్వరరావు, దుపాటి రత్నం, జైద్ మున్నా, దత్తు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అద్దెచెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వము ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి. ప్రభుత్వమే ఉచితంగా ఇసుక,సిమెంట్,స్టీలు మొదలగు మెటీరియల్ను అందించాలి ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తూము కృష్ణయ్య, ఎస్కే నాగుల్ మీరా మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇల్లు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయిస్తామన్న వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న నివేసిన స్థలాల లబ్ధిదారులకు పట్టణ ప్రాంతాలలో సెంటుకు బదులుగా రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాలలో సెంటున్నరకి బదులుగా మూడు సెంట్లు ఇస్తామన్న వాగ్దానం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమె నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వము కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేసి జిల్లాలో ఉన్నటువంటి పేదలందరికీ సాగుభూములు పంచాలని ఈ సందర్భంగా కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీని సక్రమంగా అమల పరచాలి ఉపాధి హామీ పనులను యంత్రాలతో కాకుండా కూలీలతోనే చేయించాలి. ఉపాధి హామీ కూలీకి ఒక్కొక్కరికి రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలి. కొలతల పేరుతో నిబంధనలో పెట్టి కూలీలు చేసేటటువంటి పనులు కొలతల పేరుతో కటింగ్ నిలుపుదల చేయాలి. గ్రామాలలో రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలి. ఉపాధి ఈ కార్యక్రమంలో సిపిఐ తిరువూరు మండల కార్యదర్శి ఎన్. వనమాలి, అఖిలభారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సుభాని, పి రవి,అయినాల ముత్యయ్య,పల్లపు మురళి,నరసింహారావు, తోరపాటి మల్లమ్మ,జంగిలి భాగ్యమ్మ,భద్రమ్మ, ఇళ్ల స్థలాల బాధితులు పాల్గొన్నారు.

పోరాటం ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

తల్లికి వందనం రైతుకు 20,000 మహిళలకు నెలకు 1500 వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఎత్తివేయాలని ప్రజలందరూ స్మార్ట్ మీటర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదాని కంపెనీలతో గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న స్మార్ట్ మీటర్ ఒప్పందాలను తెలుగుదేశం నాయకులు కూడా వ్యతిరేకించారని కానీ ఈనాడు స్మార్ట్ మీటర్లను అమలు చేయాలని చూస్తున్నారని ప్రశ్నించిన వారికి మౌనముద్ర సమాధానంగా ఉన్నదని ప్రధానంగా జగన్మోహన్ రెడ్డి అదానీ ల ఒప్పందాలను కాదనలేక, నరేంద్ర మోడీ శిష్యుడిగా ఉన్న అదాని బంధాన్ని వ్యతిరేకించలేక ప్రజల పైన స్మార్ట్ మీటర్ల భారాలను మోపడం అన్యాయమని దీనిని ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. తిరుపతిలో టోకెన్ల కొరకు జరిగిన తోకిసలాటలో మరణించిన కుటుంబాలకు సంతాపాన్ని తెలుపుతూ వారికి వెంటనే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని హాస్పటల్లో ఉన్న వారికి మెరుగైన వైద్య చికిత్సలు చేయాలని మరొకసారి ఇటువంటి పరిస్థితులు రాకుండా టీటీడీ యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఉలవపూడి రాము అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, మాజీ పట్టణ కార్యదర్శి పటాన్ లాల్ ఖాన్, మండల కార్యదర్శులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు,ఎ. పవన్ కుమార్, రాయబారం వందనం, షేక్ కిషోర్, కె. మల్లికార్జున, షేక్ మస్తాన్, జల్లెల వెంకటేశ్వర్లు, శేఖర్ జేబీ షేక్ మస్తాన్ బి దరియ బి , షేక్ కరిముల్లా, కాసింబి, రవణమ్మ, కాశమ్మ, పద్మ, లక్ష్మి, లీలావతి, వెంకాయమ్మ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రారంభమైన కళాపరిషత్ నాటకోత్సవాలు

- నాటకరంగాన్ని ప్రేక్షకులు ప్రోత్సహించాలి : వక్తలు పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కల్చరల్ : వాస్తవికమైన కథాంశాలతో సాగుతున్న నాటక రంగాన్ని ప్రేక్షకులు ప్రోత్సహించాలని ప్రముఖ వైద్యులు యెండ్లూరి సీతారామాంజనేయులు అన్నారు. గుంటూరు కళాపరిషత్ 27వ వార్షిక నాటకోత్సవాలు గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శుక్రవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షులు పీవీ మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సీతారామాంజనేయులు మాట్లాడుతూ వాస్తవాలకు దూరంగా నడుస్తున్న సినిమా రంగం పోకడలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు వేముల మోహనరావు మాట్లాడుతూ గుంటూరు కళాపరిషత్తు ఒక నిబద్ధతతో రాష్ట్రానికే తలమానికంగా నడుస్తుందని అన్నారు. గుంటూరు కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ మాట్లాడుతూ టిక్కెట్టు కొని నాటకం చూసే సాంప్రదాయాన్ని పరిషత్ కొనసాగిస్తుందన్నారు. కళాకారులు, రచయిత షేక్ సైదా సభకు స్వాగతం పలికారు. తొలుత ప్రజానాట్యమండలి నాయకులు కొండలరావు దేశభక్తి గీతాలు ఆలపించారు.

స్వేచ్ఛకి హద్దే ముద్దు:

స్వేచ్ఛకి హద్దే ముద్దుగా ఉంటుందని, అలా కాకుండా మితిమీరిన స్వేచ్ఛతో పరిమితులు లేని జీవితం గడిపితే జీవితం తెగిన గాలిపటంలా మారిపోతుందని 'స్వేచ్ఛ' నాటిక సందేశం అందించింది. గుంటూరు కళాపరిషత్తులో తొలిగా ప్రదర్శించిన విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారు ప్రదర్శించిన 'స్వేచ్ఛ' నాటిక ప్రేక్షకులను ఆలోచింపచేసింది. స్వేచ్ఛ అంటే యధేచ్ఛ కాదు మనసుకు నచ్చినట్లు, మన ఇష్టం వచ్చినట్లు విచ్చలవిడిగా ఏది పడితే అది చేయటానికి అని తెలియజెప్పింది. స్వేచ్ఛ నాటికకు పీఎస్ నారాయణ మూలకథ సమకూర్చగా పరమాత్ముని శివరామ్ నాటకీకరణ చేశారు. బీఎంరెడ్డి దర్శకత్వం వహించారు.

జనరల్ బోగీలు పెంచాలి:

రైల్వే వాళ్ళు జనరల్ బోగీలు పెంచడంతో పాటు ప్రయాణీకుల తాలూకు వివరాలు తీసుకుని గుర్తింపు ఇవ్వాలని శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి జనరల్ బోగీలు నాటిక కోరింది. రైలు ప్రమాదాలు జరిగినప్పుడు జనరల్ బోగీల్లో ప్రయాణం చేసే వారి వివరాలు రైల్వే వాళ్ళ దగ్గర ఉండవని అందువల్ల ప్రమాద సమయాల్లో ప్రయాణీకుల బాధలు వర్ణనాతీతమని నాటికలో తెలియజేశారు. ఈ నాటికను పి.టి.మాధవ్ రచించగా గోపరాజు విజయ్ దర్శకత్వం వహించారు.

బంధాల విలువను చాటిన 'రుతువులేని కాలం' నాటిక:

కాలం రుతువులో భద్రం ఉన్నట్లే మనిషి బంధాల మధ్య హాయిగా, రక్షణతో ఉంటాడని 'రుతువు లేని కాలం' సందేశంతో సాగింది. లక్షల్లో వస్తున్న జీతాలు ఆడపిల్లల మనసునే కాదు... వాళ్ల కన్న వాళ్ల మనస్సుల్లో కూడా విషం చిమ్మి కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. ఇప్పటితరానికి వస్తు వ్యామోహం తప్ప జీవితం మీద ప్రేమ ఉండటం లేదని నాటిక విమర్శనాస్త్రం సంధించింది. రుతువు లేని కాలం నాటికను ఆగస్త్య రచించగా వై.బుచ్చయ్య చౌదరి దర్శకత్వం వహించారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి సీపీఐ ధర్నా

సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకుఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్లస్థలాల పంపిణీ, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు చేయాలంటూ చేపట్టిన ఆందోళనలు విజయవంతమయ్యాయి. మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద జరిగిన కార్యక్రమాలలో సీపీఐ నాయకులు తహశీల్దార్లకు వినతిపత్రాలను అందజేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని నాయకులు డిమాండు చేశారు.

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పురపాలక సంఘ పరిధిలో నిరుపేదలకు నివాస స్థలాలు పంపిణీ చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీతో పాటు గృహ నిర్మాణానికి

అవసరమైన నిధులను పెంచాలని నినాదాలతో చేశారు. పట్టణ పరిధిలోని ని వాస స్థలాలు లేని నిరుపేదల నుంచి దరఖాస్తులు సేకరించిన పార్టీ నాయకులు తహసిల్దార్ మధుబాబుకు వినతిపత్రంతోపాటు, దరఖాస్తులను అందించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణ నాయక్, సీని యర్ నాయకులు బాలయ్య తదితర పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

పెదకూరపాడు: కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు జరపాలని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీని

వాసరావు డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో పెదకూరపాడు తహశీ ల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పేదల నుంచి సేకరించిన అర్జీలను సిపిఐ నాయకులు తాసిల్దార్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగుల మీరా, మల్లి కార్జున రావు, దాసు, వెంకాయమ్మ, నాగలక్ష్మి, రమణ , మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అమరావతి: మండల కేంద్రమైన అమరావతిలో సీపీఐ ఆధ్వర్యంలో నిరుపేద కూలీలతో ప్రదర్శన నిర్వహించి అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అర్జీలతో పాటు వినతి పత్రాన్ని అమరావతి తాసిల్దార్ నాగమల్లేశ్వరికి అందజేశారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భైరపట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మున గోటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు శరణం విజయ మాట్లాడుతూజూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అనంతరం తహసిల్దార్ నాగమల్లేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అమరావతి మం డల సిపిఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు, సిపిఐ నాయకులు బి వెదాతం, సేలం, మునీ, కె మంత్రాలు, పి వెంకటేశ్వర్లు, గొని సలీంబాషా, మేడా మలేశ్వరి, తిరపతమ్మ, పాతిమా,

మస్తానుబి, బి.బి. పాల్గొన్నారు.

దుగ్గిరాలలో: నిరుపేద ప్రజలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని దుగ్గిరాల సీపీఐ నాయకుడు యార్లగడ్డ శివయ్య తెలిపారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా దుగ్గిరాలలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేద ప్రజలకు ఇస్తానన్న ఇళ్ల స్థలాల ఊసే ఎత్తడంలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి

రాకముందు ఒక మాట అధి కారంలోకి వచ్చినాక ఒక మాట చెబుతూ పేద ప్రజలను మోసం చేస్తుందని ఆయన మండిపడ్డారు.

పొన్నూరులో: పొన్నూరు నియోజకవర్గ సీపీఐ ఆధ్వర్యంలో పొన్నూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యవ సాయ కార్మిక సంఘం కార్యదర్శి షేక్ గౌస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు పాల్గొ న్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సంతకా లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో గేయ రచయిత

దేవరకొండ శ్రీనివాస్, బుల్లి వెంకయ్య, వెంకాయమ్మ, రజిని, రామలక్ష్మి, సుబ్బమ్మ, కోటేశ్వరమ్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ: పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్ర వారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి

ముప్పాళ్ల శివశంకర్ రావు మాట్లాడారు. అర్జీలను డిప్యూటీ తాసిల్దారు నిర్మల కృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రేపూడి శ్రీనివాసరావు, కుర్ర అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

తుళ్లూరు: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు మాట్లాడారు. ధర్నా అనంతరం తహశీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ

నాయకులు గుర్రం కొండ సత్యానందం, కంభంపాటి దేవునిదయ, తోకల జయలక్ష్మి, అనురాధ, మేరీ రాణి, సుజాత, బండి రాములమ్మ, కంభంపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల: సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని సిపిఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం తాసిల్దార్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, నర్రా రంగస్వామి, మంజుల లక్ష్మయ్య, చిన్న రామయోగి,

మాచర్ల మంగయ్య, తలారి మరియదాసు, సీతయ్య, కొణపర్తి బ్రహ్మచారి, ఆలేటి జార్జి, మేళం దుర్గారావు, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి: కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా నిరుపేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇస్తానని ఇచ్చిన హామీ అమలు చేయాలని మంగళగిరి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరి లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన నిర్వహించి తాసిల్దార్ దినేష్ రాఘవేంద్రకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వర రావు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పంతగాని మరియదాసు, చిన్ని సత్యనారాయణ, జవ్వాది సాంబశివ రావు, ఉయ్యాల సత్యనారాయణ, షేక్

మదీనా, వల్లభా పురం నాగేశ్వరావు, నందం చిన్న, కాకర్ల నరసింహారావు, బేగ్, పొదిలి మరియదాసు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెదకాకాని: పెదకాకాని సీపీఐ ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి పాటిబండ్ల దేవిడ్ రాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా పాల్గొన్న గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటల కుమారి మాట్లా డారు. అనంతరం తహశీల్దా "కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ మోజెష్ బాబు, రామిశెట్టి శ్రీనివాసరావు, సిహెచ్ విజయలక్ష్మి, గంగ, కోటేశ్వరమ్మ, నాగేశ్వరమ్మ, అరుణ, గోపి, సుబ్బారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తాడేపల్లిలో: కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు

ఇచ్చిన హామీని వెంటనే అమలు జరపాలని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య కోరారు. తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద తాడేపల్లి ప్రాంత సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తహశీల్దార్ సీతారామయ్యకు పేదల నుంచి సేకరించిన అర్జీలు, వినతిపత్రాన్ని పార్టీ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్యతో కలిసి కార్యదర్శి కంచర్ల కాశయ్య, అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మానికొండ డాంగే, గుద్దంటి శివ, దొంత కోటేశ్వరరావు, షేక్ కాశీం, షేక్ బాషా, శ్యామ్ ప్రసాద్, శ్యామ్ ప్రసాద్, లక్ష్మణ, ప్రసన్న, ప్రశాంత్, ప్రేమ్, పేరంటలు, వెంకటేశ్వరమ్మ, అలీ, చిన్నా, ప్రసాద్, షేక్ అబ్దుల్ రఫ్, సైఫుల్లా, ఇస్మాయిల్, కనకదుర్గ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని మునగోడు గ్రామ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అమరావతి మండల విద్యాధికారి ఏకుల ప్రసాదరావు చేతులమీదుగా 10వ తరగతి విద్యార్థులకు ఎస్టీయూచే రూపొందించబడిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే వచ్చే పరీక్షల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.5 వేలు, రెండవ బహుమతి రూ.3 వేలు, మూడో బహుమతి రూ.2 వేలు ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కావూరు వెంకటేశ్వరరావు, ఎస్టీయూ అధ్యక్షులు ఐజాక్, ప్రధాన కార్యదర్శి డి.మరియదాసు, రాష్ట్ర నాయకులు సిహెచ్ అనిల్ కుమార్, జె.సుబ్బారావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: వెలుగు డ్వాక్రా స్వయం సహాయక మహిళా సంఘాలు పారిశ్రామిక వేత్తలు గా ఎదిగి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. గత కొద్ది కాలంగా ఫిరంగిపురంలో ప్రారంభించిన మహిళా సూపర్ మార్ట్‌ను అందరికి అందుబాటులో ఉండేవిధంగా ఫిరంగిపురం గ్రామంలో వెలుగు ఏపియం నాగేశ్వరావు సారధ్యంలో కొండ మెట్ల రోడ్‌లోకి తరలించి నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్‌ను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడి చేతులు మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహిళా స్వయం సహాయక సంఘాలు ప్రముఖ వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.

CHANGE OF NAME

I, SHAIK JOHN SHAHEED SHAIK (Old Name), S/o. Shaik Mastan Vali Shaik, Resident of Door No:3-112, East Janda Chettu Line, Jampani Village and Post, Vemuru Mandal, Bapatla District, Andhra Pradesh - 522261. I have changed my name as SHAIK JOHN SHAHEED (New Name) S/o. Shaik Mastan Vali Shaik. Hereafter my name is known as SHAIK JOHN SHAHEED (New Name) S/o. Shaik Mastan Vali Shaik.

విశాలాంధ్ర

శనివారం 11 జనవరి । 2025

ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు సీపీఐ పోరాటం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబు రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం పేదలకు పేదలకు నివేశన స్థలా లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనం తరం డిప్యూటీ తాహసిల్దార్ వెంకటేశ్వరావుకు అర్జీలను అందజేశారు. కార్యక్ర మంలో ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, వేలూరు గ్రామ సిపిఐ కార్యదర్శి కందిమల్ల వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు చౌటుపల్లి చిన్నబాబు,మల్లికార్జున్, ఏఐ వై ఎఫ్ పట్టణ కన్వీనర్ రాంబాబు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు చౌటుపల్లి నాగేశ్వరరావు నాయకులు నాసర్, నాగయ్య పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చిలకలూరిపేట : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశం విజయవాడలో శనివారం, ఆదివారం రెండు రోజులపాటు జరుగుతాయని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు తెలిపారు. 26 జిల్లాలో ఉన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వివిధ కమిటీల కన్వీనర్లు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ సమావేశాల్లో సంఘ నిర్మాణం, ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న రాష్ట్ర వ్యాప్త సమస్యలు గురించి చర్చిస్తారని తెలిపారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ మున్సిపల్ కస్తూర్బా స్కూల్స్ మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యల గురించి, ప్రభుత్వపాఠశాలల పరిరక్షణకు చేపట్టా ల్సిన చర్యల గురించి చర్చిస్తారని అన్నారు. ప్రభుత్వానికి చేయాల్సిన ప్రాతి నిధ్యాల గురించి సమస్యలపై చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణ గురించి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్టీయూ నాయకులు తప్పక హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఏపీ పునఃనిర్మాణం చంద్రబాబుతోనే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తిరోగమనం నుండి ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణం ఒక్క నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్య మని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆకాంక్షించారు. గుం టూరులో జరిగిన 'నేరెడ్కో ప్రాపర్టీ షో' కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని రావిపాటి సాయికృష్ణ శ్రీ కన్వెన్షన్‌లో గల హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైనది డాక్టర్ షమా సుల్తానా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు ప్రజలు ఆనందో త్సాహాలతో మూడు రోజులు పాటు జరుపుకునే తెలుగు పం డుగ సంక్రాంతి పండుగ అని హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమా సుల్తానా అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక రాజీవ్‌గాంధీ నగర్‌లో 6వ లైనులో ఉన్న వెంకటేశ్వరావు స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి కోలాటం ఆడారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమా సుల్తానా మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో మన హిందువులు జరుపుకునే సాంప్రదాయ పండుగలలో సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైనదన్నారు. అ ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మల్లిఖార్జునరావు, అనిల్, స్కూల్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పల్నాడు జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ కరీముల్లాపై దాడి చేసిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవా లని ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీ ఎస్)రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ విధులలో భాగంగా యడ్లపాడు మండలం, కొత్తపాలెంలోని వక్ఫ్‌బోర్డు భూముల పరిశీలనకు వెళ్లిన కరిముల్లాపై భూములను ఆక్రమించిన మాధవరావు తన అనుచరులతో దాడి చేసి కొట్టటమే కాకుండా పొలంలోకి వస్తే చంపుతామని బెదిరించటం దారు ణమని, ఈ సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి మైనార్టీ సంక్షేమ శాఖ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తులు దాదాపు 60శాతం అన్యాక్రాంతం అయ్యాయని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మైనార్టీ సంక్షేమ శాఖకు చెందిన వక్ఫ్‌బోర్డుకు ఉందని, ఇటువంటి క్రమంలో భూముల పరిశీలనకు వెళ్లిన అధికారిపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోకుండా కేవలం నామ మాత్రపు కేసులు పెట్టి బెయిల్ ఇచ్చి పంపడంలో యడ్లపాడు పోలీసుల పాత్రపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్నాడు ఎస్పీ స్పందించి అధికారిపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని ఖాజావలి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ యాసిన్, షాకీర్‌లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు సరకులు అందజేత

విశాలాంధ్ర-మాచర్ల: మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాల యంలో శుక్రవారం పర్మినెంట్ కార్మికులకు ప్రభుత్వం అందించిన సబ్బులు, కొబ్బరి నూనె, బట్టలు, చీరలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా పర్మి నెంట్ కార్మికులకు సరుకులను అందజేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులు పెడుతుందన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే జూల కంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణాన్ని తీర్చిదిద్దనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్ర మంలో కౌన్సిలర్లు గట్ల కోటిరెడ్డి, శ్రీనివాసరావు, దస్తగిరి, చందు గౌడ్ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - నరసరావుపేట : స్థానిక కలెక్టరేట్ ఆవరణంలో శుక్రవారం మధ్యాహ్నం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగవల్లుల పోటీలు, హరిదాసు కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంక్రాంతి సంబరాలు కొనసాగాయి. పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు కలెక్టరేట్ ప్రాంగణంలోని రోడ్లను రంగవల్లులతో అందంగా అలంకరించారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, ఆర్డీఓ మురళిలు తెలుగువారి సంప్రదాయ వస్త్రాలం కరణలో ప్రధానంగా భావించే కండువాలను ధరించి కనువిందు చేశారు. రంగవల్లుల పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలుగు వారి పండగ సంక్రాంతిని సంతోషంగా పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

భక్తులకు ప్రసాదాల పంపిణీ



విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం, శంఖు తీర్థంకు వచ్చే భక్తులకు స్థానిక భగీరథ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ప్రసాదాల పంపిణీని ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ముక్కోటి ఉత్సవాలలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది పులిహోర, చక్కర పొంగలి, దద్దోజనం, రవ్వ కేసరి నాలుగు రకాల ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, కగ్గా శ్రీనివాసరావు, గండికోట రాజారావు, నాగరాజు, అచ్చయ్య, సంధ్యాల గోపాలకృష్ణ, రెడ్డి వీర రాఘవ, పంచల శివన్నారాయణ, మారం మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని తెలుగు విభాగంలో చిలకమర్తిపై కందుకూరి ప్రభావం అనే అంశంపై పరిశోధన చేసినందుకు తోట శ్రీని వాసరావుకు డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. ఆచార్య ఇ.మాధవి పరిశోధన పర్యవేక్షణలో శ్రీనివాసరావు తన పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా విభాగం అధ్యాప కులు ఆచార్య వరప్రసాద మూర్తి, ఆచార్య కృష్ణారావులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు.

విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ప్రసాదాల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఉత్తర ద్వారా దర్శనం శంఖు తీర్థంకు వచ్చే భక్తులకు స్థానిక ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసా దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ ప్రతిని ధులు మాట్లాడుతూ ప్రతి ఏడాది ముక్కోటి ఉత్సవాలలో బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ ఏడాది పులిహోర పంపిణీ చేయడం జరిగిం దని తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో బ్యాంకు కమిటీ సభ్యులు బత్తూరి మోహనరావు, అలా వెంకటస్వామి, నాగ కుమారి, బ్యాంక్ జోనల్ మేనేజర్, ఎన్ఎస్ఆర్ మూర్తి, డైరెక్టర్ పీవీ రమణరావు, సిహెచ్ కోటేశ్వరరావు, బ్యాంక్ మేనేజర్ రవిశంకర్, అసిస్టెంట్ మేనేజర్ దినేష్, శ్రీ చంద్ర, జి.త్రివేణి, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు దేవుని ప్రతిమ అందజేసిన మాదాల శ్రీనివాసులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నారెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు గుంటూరు నగరంలోని చేబ్రోలు హను మయ్య ప్రాంగణానికి విచ్చే శారు. ఈ సందర్భంగా ఆదితి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మాదాల శ్రీనివాసులు సీఎం చంద్ర బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబుకు దేవుని ప్రతిమ అందజేశారు. చంద్రబాబు శ్రీనివాసులుకు ఆశీస్సులు అందజేశారు.

పోలీసులను అరెస్టు చేయాలంటూ పొన్నూరులో న్యాయవాదుల ర్యాలీ

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణంలోని అం బేద్కర్ సెంటర్‌లో శుక్రవారం పొన్నూరు బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శన జరిగింది. న్యాయవాది బేతాళ ప్రకాశరావుపై లాఠీ ఝులిపించిన పొన్నూరు అర్బన్ ఎస్సై, సీఐ, ప్రభుత్వ వైద్యులు ఫిరోజ్ ఖాన్ ల కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు ర్యాలీలో నినాదాలు చేశారు. ర్యాలీ ప్రదర్శనలో పౌర హక్కుల సంఘం, కుల నిర్మూలన పోరాట సమితి, ప్రజాసంఘాలు, జిల్లా న్యాయవాదులు పాల్గొని మద్దతు తెలిపారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

– ఎస్టీయూ వార్షిక కౌన్సిల్ డిమాండ్

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి తాతయ్య

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలైనా ఇంతవరకు ఉద్యోగ ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైం దని సీపీఐ కృష్ణాజిల్లా సమితి కార్యదర్శి టీ తాతయ్య అన్నారు. ఎస్టీయూ జిల్లా శాఖ78వ మధ్యంతర కౌన్సిల్ సమావేశం మొవ్వ మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో శుక్ర వారం నిర్వహిం చారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాతయ్య మాట్లా డుతూ 11వ పీఆర్సీ గడువు జులై 2023 తో ముగిసినా నేటి వరకు 12వ పీఆర్సీ కమిషన్ నియమించలేదని, తక్షణమే కమిషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈలోపుగా తక్షణమే 30% మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా శాఖ అధ్యక్షులు పి. ఇమ్మానుయేల్ ప్రసంగిస్తూ పెండింగ్‌లో వున్న డీఏ, సరెండర్ లీవ్, ఏపీజీఎల్ఐ, పీఎఫ్ బకాయిలను తక్షణమే విడుదల చేయా లనీ, ఉపాధ్యాయులకు భారంగా మారిన యాప్‌ల భారాన్ని తొలగించాలనీ, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సీపీఎస్‌ని రద్దుచేసి ఓపీఎస్ అమలు చేయాలనీ, మెడికల్ రీయంబర్స్మెంట్ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఏకీకృత సర్వీసు రూల్స్‌అమలుకు ప్రభుత్వం కృషి చేయాలనీ, పదవ తరగతి సంబంధించిన సోషల్ సబ్జెక్టుతో పాటు మిగిలిన సబ్జెక్టులలో కూడా కొన్ని పాఠ్యాంశాలు తొలగించాలని, తల్లికి వందనం రూ.15 వేలు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లులకు మాత్రమే అమలు చేయాలనీ కోరారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా ఎస్ఎం సుభాని, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.వి.ఎస్.ఎన్.ప్రసాద్, కొణతం మాధవరావు, జిల్లాలోని మండలాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

పట్నాల గురునాథం మృతి

విశాలాంధ్ర-విజయవాడ: 24వ డివిజన్ సీపీఐ సీనియర్ నాయ కుడు పట్నాల గురునాథం (68) గురువారం రాత్రి విశాలాంధ్ర రోడ్డులోని తన ఇంటి వద్ద మృతి చెందారు. పార్టీ సీనియర్ నాయ కులు పడాల సన్యాసిరావు, ఇజ్జాడ అప్పలనాయుడు, పోలుకొండ సుబ్బారావులతో కలిసి పార్టీ సభ్యునిగా అనేక ఉద్యమాలలో పాల్గొని పలు సేవలు అందించారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి చివరిశ్వాస వరకు పార్టీ కోసం కష్టపడి పని చేశారు. పట్నాల మరణవార్త విన్న డివిజన్ కార్యదర్శి కరుణాకర్, సహాయ కార్యదర్శి జి వెంకటాపు గురునాథం భౌతికాయానికి పూలదండ వేసి పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సంతా పం తెలియజేశారు. వీరితో రమణ, పార్టీ నాయకులు అప్పరాబాతు రాము, వీరయ్య, 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు, సహాయ కార్యదర్శి నాజని రాజ రావు, టీడీపీ, వైసీపీ తదితర నాయకులు పాల్గొని సంతాపం తెలిపారు.

రీ- సర్వే అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మచిలీపట్నం : మండల పరిధిలోని బొర్రు పోతుపాలెం గ్రామ పంచాయితీలో శుక్రవారం రీ సర్వే అవగాహన సదస్సు నిర్వహించారు. కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ కింద మచిలీపట్నం మండలంలోని బొర్రుపోతుపాలెం పంచా యతీ ఎంచుకోవడం జరిగిందని, పొలం విస్తీర్ణంలో ఎక్కువ తక్కువ సమస్యలు ఉన్న యెడల సరిచేసి కొను టకు రీ-సర్వేలో ఉన్న అధికారులకు సంబంధిత పొలం పత్రాలను జతపరిచి సవరణ చేసుకోవాలన్నారు. తప్పు నిసరిగా రీ-సర్వే జరిగేటప్పుడు రైతులం దరూ అందు బాటులో ఉండాలన్నారు. పార్టీ అధ్యక్షులు కుంచె దుర్గా ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, సర్వే యర్ రాజబాబు,నారాయణ, సర్పంచ్ గట్టి సుశీల, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలుపుదల : ఏఈ

విశాలాంధ్ర పెదపారుపూడి : స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం గం 8: 00ల నుంచి మధ్యాహ్నం గం 1:00 వరకు విద్యుత్ సర ఫరా నిలుపుదల చేయనున్నట్లు గుడివాడ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ జెబి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. మండలంలోని విద్యుత్ వినియోగదా రులు, ప్రజలు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

సీతనపల్లిలో మినీ గోకులం ప్రారంభించిన 'కాగిత'

విశాలాంధ్ర-కృత్తివెన్ను: ప్రభుత్వ రాయితీతో నిర్మించిన మినీ గోకులాన్ని పెడన శాసన సభ్యులు కృష్ణ ప్రసాద్ శు క్రవారం ప్రారంభించారు. రాష్ట్రంలో రైతుల ద్వారా పశు సంపదను పెంపొందించే విధంగా రాయితీలతో కూడిన గోకులం పథకాన్ని అమలు చేస్తున్నట్లు శాసన సభ్యులు కాగిత తెలిపారు. గోకులం పథకం ద్వారా మండలంలో 60 యూనిట్లుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం రూ. 1.25లక్షలు నిధులు సబ్సిడీ రూపంలో ఈ పథకం ద్వారా రైతులకు అందుతున్నాయిని ఆయన వివరించారు. మండల టీడీపీ అధ్యక్షులు ఒడుగు తులసీరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, కోమల్లపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు, నాగిడి చెన్నకేశవ రావు, మాటూరు పెదబాబు, పాశం నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ నూతన డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరువూరు: కోర్టు ఆవరణంలో శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో ఐఏఎల్ డైరీ, క్యాలెండర్ ఆవిష్క రణ అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేయటం జరిగిం ది. ఇండి యన్ లాయర్స్ అసోసియేషన్ జాతీయ కార్య దర్శి శ్రీ చలసాని అజయ్ కుమార్ సమన్వయంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ బుద్ధవరపు వెంకటరావు పర్యవేక్షణలో 2025 సంవత్సరమునకు రాను న్యాయవాదులకు ఐఏ ఎల్ క్యాలెం డర్లను, డైరీలను న్యాయ వాదులకు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలలో తిరువూరు బార్ అసోసియేషన్ ఐఏఎల్ నూతన అధ్యక్ష మరియు కార్యదర్శులుగా శ్రీ ఎం రామ్మో హన్ రాజు, నల్లపాటి సుబ్బారాయుడును, గౌరవాధ్యక్షులుగా శ్రీ నాళ్ల వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ బివిఎల్ గణేష్, సిహెచ్ వెంకటేశ్వరరావు, ఆంజనేయులు జీవన బాబులను మరియు కార్యదర్శులుగా షేక్ సుభాని,ఎం వెంకటేశ్వరావు, పల్లి పాటి శ్రీనివాసరావు మరియు మహిళా కార్యదర్శిగా ఉయ్యూరు అనసూయని ఏకగ్రీవంగా ఎన్నుకొని తదనం తరం భవిష్యత్తు విద్య మాలపై కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహించాలనే దానిపై సమావేశం ఏర్పాటు చేశారు.

గ్రామీణ ప్రాంత ప్రగతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- రూ.27.15 కోట్లతో 447 సీసీ రోడ్ల నిర్మాణం
- రూ.4.65 లక్షలతో 241 గోకులం షెడ్ల నిర్మాణం
- రూ.9.60 కోట్లతో 17,958 కుటుంబాలకు 3,49,393 పని దినాలు

విశాలాంధ్ర - ఘంటసాల: గ్రామీణ ప్రాంత ప్రగతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఘంటసాల మండలం పాప వినాశనంలో ఉపాధి పథకం నిధులతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ. 27. 15 కోట్లతో 43.95 కిలోమీటర్ల 447 సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇప్ప టికే 34.65 కిలోమీటర్ల పొడవైన 338 రోడ్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నియోజక వర్గంలో నిరుపేద పశు పోషకులకు ప్రోత్సా హం ఇచ్చేందుకు రూ.4.65 లక్షలతో 241 గోకులం షెడ్లను మంజూరు చేసినట్లు తెలి పారు. రూ.2.06 కోట్లతో 173.86 ఎక రాల్లో పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టినట్లు వివరించారు. నియోజకవర్గంలో రూ.9.60 కోట్లతో 17,958 కుటుంబాలకు 3,49, 393 పని దినాలు కల్పించి ఉపాధి కల్పించి నట్లు తెలిపారు. గ్రామీణ పేదల ప్రగతికి అనువైన కార్యక్రమాలు నిర్వహిస్తూ సీఎం చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ ప్రణాళికాయుత గ్రామీణ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలిపారు. నిరుపేద పశు పోషకులకు గోకులం షెడ్స్ ప్రయోజ నకరంగా నిలుస్తాయన్నారు. నియోజక వర్గంలో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణా నికి కృషి చేస్తున్నామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రన్న పల్లెబాట పేరుతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లో అనేక సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు, తుమ్మల చౌదరి బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, ఘంటసాల డీసీ చైర్మన్ అయినంపూడి భాను ప్రకాష్, కుంపటి చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి వేడుకలు

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ మండలంలో వైష్ణవదేవాలలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలలో భాగంగా ఉత్తర ద్వార దర్శనాలు నిర్వ హించారు. గ్రామాలలో గల వైష్ణవ దేవాల యాలు, రామాలయాలలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పెదముత్తేవి శ్రీకృష్ణక్షేత్ర మంలో మముక్షుజన మహా పీఠాధిపతి ముత్తేవి గౌరవకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో వేకువజామున నుంచి భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా వైకుంఠనాథస్వామిని వీక్షించారు. అలాగే శ్రీ లక్ష్మీ పతి స్వామి దేవస్థానం, కోసూరు శ్రీ రుక్మిణి సత్య భామ సమేత సంతాన వేణుగోపాలస్వామి, కాజ, నిడుమోలు, చినముత్తేవి, వేములమడ, మొవ్వ, కొండవరం, బార్లపూడి, పెదపూడి, కూచిపూడి భట్లపెనుమర్రు, పెడసనగల్లులలో గల ఈ దేవాలయాలలో వేడుకలు నిర్వహించారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-కంచికచర్ల: తెలంగాణ మద్యం బాటిల్స్‌ను అక్రమంగా తరలి స్తున్న వారిని శుక్రవారం ఎక్సైజ్ సీఐ ఆశ్రవున్నీష బేగం పట్టుకున్నారు. ఆమె మాట్లాడుతూ అక్రమ మద్యం అమ్మకం దారులపై కఠినచర్యలు తీసుకుంటామ న్నారు. అక్రమమద్యం అమ్మకాలు జరిపితే సహించేది లేదని ఘాటుగా హెచ్చ రించారు. కంచికచర్ల మండలం మొగులూరు గ్రామంలో తెలంగాణ నుంచి అనధికారకంగా మద్యం తీసుకు వచ్చి అమ్మకాలుజరుపుతున్న షేక్ మహమ్మద్ రసూల్ అనే వ్యక్తిని అదుపు లోకి తీసుకున్నారు. అతని దగ్గర నుండి 481 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వీఆర్ఏ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వీఆర్ఏ అసోసియేషన్ క్యాలెండరు జిల్లా కలెక్టర్ బాలాజీ చేతుల మీదగా శుక్రవారం ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. పెద్దన్న, జిల్లా అధ్యక్షులు బి వెంకట రత్నం, జిల్లాలోని అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులతోపాటు క్యాలెండరు కొరకు విశేష కృషి చేసిన గన్నవరం మండల అధ్యక్షులు పూర్ణచంద్రరావు, రామకృష్ణలను అభినందించారు.

పీఆర్ఎస్ఏ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్: జిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అధ్యక్షులు సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, శ్యాం నాథ్ పాల్గొని అనంతరం గౌరవ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా రెవిన్యూ అధికారిలను ఎలక్ట్రిసిటీ యూనియన్ మణిపాల్ దండే, ఏఐటీయూసీ యూనియన్ నుంచి ఫిలిప్స్ సన్మానించిన వారిలో ఉన్నారు.

విద్యుత్ షాక్ తో ఎలక్ట్రీషన్ మృతి

విశాలాంధ్ర-వీరులపాడు: విద్యుత్ షాక్ తో ఓ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ మృతిచెందిన సంఘటన శుక్రవారం దాచ వరం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసు వారి సమా చారం మేరకు మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఎస్ పుల్లారావు (46)ప్రైవేట్ గా విద్యుత్తు మరమ్మతులు చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. దాచవరం గ్రామానికి చెందిన ఒక రైతు తన పొలంలో మోటారు పంపు సెట్ రిపేరు ఉన్నదని తెలపడంతో దానిని మర మ్మతు చేసేందుకు శుక్రవారం ఆ రైతు పొలంలోనికి వెళ్లి మోటార్‌ను పరిశీలిస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ఘాతా నికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసు వారు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్అనిల్ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అల్లూరు సబ్‌స్టేషన్ ఏఇ కృష్ణారెడ్డిని వివరణ కోరగా వెల్లంకి గ్రామానికి చెందిన పుల్లారావు ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అని ఒక రైతు పిలవడంతో పొలంలో ఉన్న మోటార్ పరిశీలిస్తుండగా ఈ సంఘటన జరిగినట్లు చెప్పారు.

ఉత్సాహంగా విశ్వభారతిలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పెడన: భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను మన పండగల విశిష్టతను విద్యార్థులకు తెలియ జేయాలనే ఉద్దేశంతో పట్టణంలోని విశ్వభారతి హై స్కూల్‌లో ఉల్లాసంగా ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేసి, ప్రతి బొమ్మ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ, చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. అనంతరం రంగవల్లుల పోటీలు హైస్కూల్ బాల బాలికలకు నిర్వహించి, బహుమతులను అందజేశారు. ఎంతో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. గౌరీ ప్రసాద్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక వసతులతో అద్భుత ఫలితాలు

- క్రీడా హబ్ గా అమరావతిని తీర్చిదిద్దుతాం
- ఎంపీ కేశినేని శివనాథ్

విశాలాంధ్ర- విజయవాడ స్పోర్ట్స్: క్రీడలకు, క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తే అద్భుత ఫలితాలు వస్తాయని విజయవాడ పార్ల మెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ అభిప్రాయం వ్యక్తం చేసారు. పీబీ సిద్ధార్థ కళాశాల మైదానంలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ జాతీయ బాలికల వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభలో కేశినేని శివనాథ్ మాట్లాడుతూ క్రీడలకు తగినన్ని మౌలిక వసతులు లేవని అందుకే క్రీడల్లో ఆశించినంత ఫలితాలు రాష్ట్రానికి రావడం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిని క్రీడాహబ్‌గా మార్చడానికి ప్రణాళిక రూపొందించారని తొందరలోనే రాష్ట్ర క్రీడాకారులకు అన్ని క్రీడా వసతులు అందుతాయని చెప్పారు. తమిళనాడు, కర్నాటక ఇతర రాష్ట్రాలలో క్రీడా వసతులు పుష్కలంగా ఉన్నాయని అందువల్లే వారు క్రీడల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని గత ఏడాది రూ.29 కోట్లలతో రాష్ట్రంలో ఉన్న 34వేల పాఠశాలలకు క్రీడా సామాగ్రి అందజేస్తే ఈ ఏడాది రూ.40 కోట్లతో అందజేస్తున్న మన్నారు. పాఠశాలల క్రీడలకు కూడా క్రీడాకారులు జిల్లా జట్ల ఎంపికలు సమయంలో ఇబ్బందులు కలుగకుండా మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని దేశంలోనే ఇటువంటి చర్యలు ఎవరు చేపట్టలేదని ఆ ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ ఏడాది జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు 38 పతకాలు సాధించారని తెలిపారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి భాను మూర్తి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం, సమగ్ర శిక్ష స్కూల్ గేమ్స్‌కు ఆర్థికంగా కానీ క్రీడాకారుల సదుపాయాలలో పూర్తి సహకారాలు అందజేస్తున్నారన్నారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి

చల్లపల్లిలో బారులుతీరిన భక్తులు

విశాలాంధ్ర-చల్లపల్లి : ముక్కోటి ఏకాదశి సందర్భంగా చల్లపల్లిలోని శ్రీగరుడ ఆంజనేయ సహిత శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవాలయానికి ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులుతీరారు. శుక్రవారం ఉదయం నుంచీ మధ్యాహ్నం వరకు ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం ధన్వంతరాచార్యులు స్వామివారికి విశేష పూజలు, ఆలంకరణలు చేశారు. ఆలయ కమిటీ పెద్దలు మోపిదేవి ద్వారకానాథ్, పత్రి హనుమంతరావు, నూజెళ్ల బాబు, ఉప్పాల ఏడుకొండలు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయం వెలుపల ఏర్పాటుచేసిన దేవతామూర్తుల ప్రతిమలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గర్భాలయంలో స్వామివారిని పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ వర్గాల ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

ఇసుక ట్రాక్టర్ల ఇష్టారాజ్యం

- విజయవాడలో ఇసుక ట్రాక్టర్ దూకుడుకు వ్యక్తి బలి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: నగరంలో ఇసుక ట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టపగలే ఇసుక ట్రాక్టర్ దూకుడుకు ఓ వ్యక్తి మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలైయ్యాయి. ఈ ఘటన శుక్రవారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చిన్న ఆగిరిపల్లికి చెందిన సోమయ్య (53) అతని కుమార్తె మమతతో కలిసి బైక్‌పై విజయవాడ జిల్లా కోర్టుకు బయలుదేరారు. రామవరప్పాడు మీదుగా మాచవరం వైపు వస్తున్న సమయంలో ఎస్ఆర్ఆర్ కాలేజీ దగ్గర వెనుక నుండి అతి వేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈఘటనలో సోమయ్య అక్కడికక్కడే మృతి చెందారు. కుమార్తెకు తలకు తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. ట్రాక్టర్లకు ఉదయం సమయంలో అనుమతి ఉండదు. రాత్రి సమయంలో నగరంలోని ప్రవేశించాలి. కానీ పట్టపగలే నగరంలో ఇసుక ట్రాక్టర్లు ఇష్టారాజ్యమైన డ్రైవింగ్‌తో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం సమయంలో స్కూల్స్‌కు వెళ్లే విద్యార్థుల కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ట్రాక్టర్ దూకు డుకు ఒకరు దుర్మరణం పొందారు. మాచవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. నగరంలోకి ట్రాక్టర్లను ఎలా అనుమ తించారో పోలీసు అధికారులకే తెలియాలి.

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

- జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : 1-1-2025 నుండి 31-1-2025 వరకు నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆదేశాల మేరకు రహదారుల ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ ద్విచక్రవాహన దారులకు హెల్మెట్ ధరించడం వలన ఉపయోగా లను హెల్మెట్ ధరించడం వలన తృటిలో తప్పిన ప్రాణాపాయ పరిస్థితులను గుర్తు వివరిస్తు న్నారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని, అందులో ముఖ్య ంగా తలకు తీవ్రమైన గాయాల కారణంగా మరణించిన వారి సంఖ్య అధికమని, ఇటువంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది మన శరీరంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. అధిక వేగం ప్రాణాన్ని హరిస్తుంది. పరిమిత వేగం మీ కుటుంబ సభ్యులకు చేరువ చేస్తుంది. వాహనం దొరికిందని భద్రతా ప్రమాణాలు పాటించ కుండా అధిక వేగంతో వాహనాలు నడిపి కోరి ప్రమా దాలు కొనితెచ్చుకోవద్దని, మీ మీద ఆశలు పెట్టు కొని జీవిస్తున్న మీ కుటుంబాన్ని శోక సముద్రం లోకి నెట్టొద్దని అన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకో వడం జరుగుతుం దని ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ దరిద్దాం. సురక్షితంగా గమ్యస్తానాలకు చేరుదాం అని ఎస్పీ తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

కృష్ణాజిల్లా సీపీఐ కార్యదర్శి టి. తాతయ్య

విశాలాంధ్ర -బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం ఎంఆర్ఓ కార్యాలయం వద్ద సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కృష్ణాజిల్లా సీపీఐ కార్యదర్శి టీ.తాతయ్య, పామర్రు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు ఇరువురు మొవ్వమండలం ఎమ్మార్వోను కలిసి ఇళ్ళ స్థలాల అప్లికేషన్లను అందజేశారు. టీ. తాతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల్ని గుర్తించి వాళ్లకు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలాలు కేటాయించాలని ఇల్లు కట్టుకునేందుకు వారికి ఇచ్చే రూ. 1.80వేలను రూ.5లక్షల రుణాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎన్నారై మూల్పూరి దంపతులకు సత్కారం

విశాలాంధ్ర - ఘంటసాల: ఘంటసాల లో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారి నూతన రాజ గోపురం, మూలవిరాట్ విగ్రహాలకు ఘంటసాల కు చెందిన ప్రవాస భారతీయులు మూల్పూరి వెంకట్రావు - సావిత్రి దంపతులు రూ.10 లక్షల వితరణను అందజేశారు. ఆలయంలో నూతన రాజ గోపురం నిర్మాణంలో ఉంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో రాజగోపురం నిర్మాణ దాతలు ఎన్ఆర్ఐ వెంకట్రావు- సావిత్రి దంపతులను ఆలయ ట్రస్టీలు తుమ్మల వర ప్రసాద్ , వేమూరి శివయ్య, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, విశ్రాంత ఎంఈఓ పోతన వెంకటేశ్వరరావు, గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ప్రతినిధి కొండపల్లి రామకృష్ణ, వేమూరి రమేష్, తదితర ప్రముఖులు పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మొదట ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దేవతామూర్తుల విగ్రహాలకు రుత్వికులు దివి వెంకట శేషాచార్యులు బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా విశేష పూజలు జరిపారు. తీర్థ ప్రసాద వినియోగం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి గురై ఒకరు మృతి

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం మండలం పెదపట్నం గ్రామంలో చేపల చెరువు వద్ద కాపలా ఉంటున్న ధృవ(25) శుక్రవారం మోటర్ స్విచ్ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గుర య్యాడు. తీవ్రంగా గాయపడ్డ ఆ యువకుని మోటర్ సైకిల్‌పై మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రాగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీనిపై తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫార్మసీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వి. వి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో శుక్రవారం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. కరుణకుమార్ విచ్చేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ స్వామి వివేకానంద యొక్క సందేశాలను, సూక్తులను గూర్చి, నాయకత్వ లక్షణాల గూర్చి వివరించారు. ఆయన జీవనశైలి యువతకు ప్రేరణ, స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో వ్యాసరచన పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. తదుపరి ముఖ్య అతిథిని మెమొంటూతో బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు కో-ఆర్డినేటర్ షేక్. రషీద్ మరియు అధ్యాపకులు డాక్టర్. షేక్. అమీనాబి, డాక్టర్. బి. రవీష, బి. సత్య శ్రీ, డాక్టర్. వి. రజని, డాక్టర్. ఏ. సాయి ధాత్రి, టి. శ్రావణి, వి.ఎల్. వినోద్ కుమార్, కె. పరిమళ తదితరులు పాల్గొన్నారు.

విద్యాధరపురంలో షాదీఖానా, బరియల్ గ్రౌండ్ పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ విద్యాధరపురంలో గల షాదీఖానా, బరియల్ గ్రౌండ్‌ను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, వక్ఫ్‌బోర్డ్ సీఈవో అబ్దుల్ ఖదీర్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మాట్లాతూ షాదీఖానా, బరియల్ గ్రౌండ్‌ను అభివృద్ధి చేసేందుకు పరిశీలించామన్నారు. ఎన్‌టీఎస్ నెం. 128లో గల 6.90 ఎకరాల 3.00 సెంట్లను భూమిని ముస్లీం శ్మాశానవాటికకు కేటాయించామన్నారు. మిగతా 3ఎకరాలు 90 సెంటు భూమిని అభివృద్ధి కోసం వినియోగించాలని గెజిట్లో నమోదు చేయబడిందన్నారు. ఈ స్థలాన్ని అభివృద్ధి పరిచే విషయంలో తగు నిర్ణయాన్ని తీసుకోవడమే కాకుండా త్వరలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. వక్ఫ్‌బోర్డ్ సిబ్బంది ఖాజా మస్తాన్ తదితరలు ఉన్నారు.

గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి శోభ

విశాలాంధ్ర-పమిడిముక్కల: గ్రామాల్లో వైష్ణవ ఆలయాలలో ధనుర్మాసలో ముక్కోటి ఏకాదశి పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారు జామున నుంచి భక్తులు మంటాడ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలు, తాడంకి కపిలేశ్వరపురం హనుమంతపురం అగినపర్రు చోరగుడి శ్రీరంగపురం మేడూరు తదితర గ్రామాల్లో ఆయా స్వామి వార్ల కు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వారం ద్వారా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. మంటాడ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నిర్వహకులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు.

అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలి

విశాలాంధ్ర- మచిలీపట్నం : అర్హులైన వారందరికీ నగరంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఐదు లక్షలు అందజేయాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక 46, 50వ డివిజన్‌లోని సచివాలయం పరిపాలన అధికారులకు సీపీఐ మచిలీపట్నం శాఖ ఆధ్వ ర్యంలో ఇళ్ల స్థలాల అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోలర్ కమిటీ సభ్యులు మోదుమూడి రామారావు, సీపీఐ

నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్యకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెలగపూడి ఆజాద్, ఎన్. నాగే శ్వరమ్మ, సీపీఐ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, మహిళా సమైక్య నాయకురాలు ఒడుగు రత్నకుమారి పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ ఆదేశాలను అమలు చేయని నూజివీడు రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : నూజివీడు రెవెన్యూ అధికారులను తమకు న్యాయం చేయమని మంత్రి లోకేష్ ఆదేశాలను సైతం అమలు చేయటంలేదని ఏలూరు జిల్లా నూజివీడులోని ముసునూరు మండలం అక్కిరెడ్డి గూడెంకు చెందిన నియోజకవర్గం కోనేరు మురళీకృష్ణ, మందా గంగాధర్‌రెడ్డి అరోపించారు. శుక్రవారం గాంధీ నగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చాట్రాయి మండలం సోమవరం గ్రామంలో 1963 సం.లో గ్రామానికి చెందిన మల్లవరపు కేశవ రాయశర్మ అనే రైతు దగ్గర నుండి మందా గంగాధర్ రెడ్డి సర్వేనెంబర్ 558/5ఎలో 75 ఎకరాలు భూమిని కొనుగోలు చేశారు. అప్పటినుండి ఆయన సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. 2006లో మల్లవరపు కేశవ రాయ శర్మ అనే రైతు దగ్గర నుండి కోనేరు మురళి అయిన తన భార్య శారద పేరుమీద 558/5ఎ లో 38 ఎకరాలు భూమి కొనుగోలు చేసి అప్పటినుండి సాగు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నా మన్నారు. కుటుంబ ఆర్థిక అవసరాల నిమిత్తం భూమిని అమ్మేందుకు కొనుగోలుదారిని సంప్రదించగా, రిజిస్ట్రేషన్ కొరకు భూమి ఆర్‌ఎస్‌నెం. 352, సోమవరం గ్రామంలో తన పక్క సరిహద్దు దారుల గొడవ వలన బ్లాక్‌లో ఉందని చెప్ప డంతో రిలీజ్ చేయడానికి చాట్రాయి మండలం తాసిల్దార్‌ను సంప్రదించా మన్నారు. బ్లాక్‌లో ఉన్న దానిని రిలీజ్ చేసి 1బిలోకి ఆసైడ్డ్ చేయడానికి 5లక్షలు డిమాండ్ చేశార న్నారు. మాకు ఉన్న ఇబ్బందులు వలన మా భూమి త్వరగా అమ్ముకోవాలని అమెకు 5 లక్షల ఇచ్చి బ్లాక్‌లో ఉన్న సర్వే నెంబర్ రిలీజ్ చేయించుకున్నా మన్నారు. అనంతరం కొనుగోలుదాన్ని సంప్రదించగా రిజిస్ట్రేషన్ కోసం అడంగల్‌ల్లో కూడా మార్పు చేయాలని సూచించారు. దీంతో మళ్లీ స్థానిక తాసిల్దార్‌ను సంప్రదిం చగా అమె మళ్లీ 5 లక్షలు డిమాండ్ చేశారు. సోమవరం గ్రామ వైసిపి సర్పంచ్ శోభన్ బాబు, కొత్తగూడెం మాజీ సర్పంచ్ చల్లగుండ్ల రాజారత్నం, వైసీపీ ఎంపీటీసీ జగన్మోహన్ రావు కలిసి కుట్ర చేసి మా భూమిని స్థానిక తాసిల్దార్, రాజకీయ నాయకులతో కలిసి వాళ్ల పేరు మీద ఆసైడ్డ్ చేసి వేరే వాళ్లకు అమ్మేశారు. ఇదేమిటని తాము ప్రశ్నిస్తే భూమి దగ్గరికి వెళ్లిన మాపై దౌర్జన్యానికి దిగి మారణా యుధాలతో బెదిరిస్తున్నారన్నారు. మంత్రి పార్థ సారథి అండదడంలు తమకు ఉన్నాయని ఎవరు ఏమి చేయలేరు అంటూ మాట్లాడారన్నారు. ఈ విషయంపై న్యాయం చేయాలని మంత్రి లోకేష్ కు ప్రజాదర్బాల్లో డిసెంబర్ 4న అర్జీ ఇచ్చి వచ్చామన్నారు. ఆయన రెవిన్యూ అధికారులకు పరిష్క రించమని అదేశాలు ఇచ్చినా పట్టించుకొవటం లేదన్నారు. ఇప్పటికైన సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతులు వి.విజయ్, జె.వెంకటేశ్వరరావు, పి. నాగరాజు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

- నాలుగు లక్షల నగదు, బంగారం అగ్నికి ఆహుతి

- రూ.9లక్షలకు పైగా భారీ ఆస్థినష్టం

విశాలాంధ్ర - చల్లపల్లి : చల్లపల్లి మండలం మంగళాపురం బీసీ కాలనీలలో గొరిపర్తి శ్రీనివాసరావుకు చెందిన పూరిల్లు శుక్రవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదంలో దగ్ధమై భారీ ఆస్తి నష్టం సంభవించింది. మినుములు అమ్మగా వచ్చిన నాలుగు లక్షల పైగా నగదును ఇంటిలో ఉంచటంతో ప్రమాదంలో నగదు, ఐదు నవర్సల బంగారం, వస్తుసామాగ్ని, ఇంటి పత్రాలు సర్వం అగ్నికి ఆహుతిగా మారి నిరాశ్రయుల య్యారు. శ్రీనివాసరావు కూలీపనికి వెళ్లిపోగా, భార్య, వికలాంగురాలైన కుమార్తె ఇంటిలో ఉన్నారు. మంటలు ఒక్కసారిగా చుట్టుముట్టడంతో మంటలను చూసిన భార్య కుమార్తెను బయటకు తీసుకువెళ్లింది. స్థానికులు మంటలను అదుపుచేయగా, అవనిగడ్డ అగ్నిమాపక అధికారులు సిబ్బందితో కలిసివచ్చి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. వీఆర్వో మల్లేశ్వరి ప్రమాదనష్టంపై తహసీల్దారు నివేదిక అందచేశారు. ప్రమాద కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌గా భావిస్తున్నారు. అగ్నిప్రమాదం కారణంగా రూ.9లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనావేశామని అగ్నిమాపక అధికారి పిఎస్వివి. ప్రసాద్ తెలిపారు.

డీసిల్టింగ్ ప్రక్రియను ప్రారంభించండి

-కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

విశాలాంధ్ర-విజయవాడ(కార్పొరేషన్): డీసిల్టింగ్ ప్రక్రియను వెంటనే మొదలు పెట్టమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన పర్యటనలో భాగంగా, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఈట్ స్ట్రీట్, ఏలూరు రోడ్డు, మాచవరం, ఈ ఎస్ ఐ హాస్పిటల్, క్రీస్తురాజుపురం, ఏ ఎస్ రామ రావురోడ్డు, హరిజన వాడ, లోయల కాలేజీ రోడ్డు, మధు చౌక్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలు పడినప్పుడు వర్షపు నీటి నిలువలు రోడ్డు మీద నిలిచి ఉండే ప్రదేశాలను 72 ఉన్నాయని అధికారులు గుర్తించగా వాటిని నిరంతరం డీసిల్టింగ్ చేసుకుంటూ భారీ వర్షాలు పడినా, వర్షపు నీటి నిలువలు రోడ్డు మీద నిల్వ లేకుండా ఉండేటందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రధాన ఔట్ఫాల్ట్ డ్రైన్లో కలిసే, డ్రాయింలను ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షిస్తూ డిసిల్టింగ్ చేసుకుంటూ ఉండాలని కమిషనర్ అధికారులను ఆదేశిం చారు. ఏలూరు రోడ్, మాచవరం ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ పొంగటం గమనించి వెంటనే చర్యలు తీసుకొని ఆ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్రీస్తు రాజపురం, హరిజనవాడలో ఎప్పటినుండో నిలిచి ఉన్న పాత ద్విచక్ర, 4 చక్ర వాహనాలను పోలీస్ వారి సమన్వయంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్ నందు పాడైపోయిన కలవర్ట్ ను గమనించి వెంటనే మరమతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు, మధు చౌక్ సెంటర్ వద్ద గుహల ముందు డ్రైన్ నిర్మాణంను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంజనీరింగ్మరి, టౌన్ ప్లానింగ్ సమన్వయంతో రోడ్లు పైనున్న నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి పాల్గొన్నారు.

శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కృత్తివెన్ను : లక్ష్మీపురం శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, ఆటపాటలతో స్కూల్ వాతావరణం కోలాహలంగా మారింది. ఉదయం నుండి విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాఠశాలకు వచ్చారు. విద్యార్థులు మధ్యన హరినామ కీర్తనలతో హరిదాసు సందడి చేశారు. పోటీలలో విజేతలకు ప్రిన్సిపల్ ఎస్ ముఖేష్ కుమార్ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను ఆయన వివరించారు.

వలంటీర్ బైపా గౌతమి కుటుంబానికి న్యాయం చేయాలి!

- విజయవాడలో వలంటీర్లు కొవ్వొత్తులు ప్రదర్శన

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): వలంటీర్ బైపా గౌతమి కుటుంబానికి న్యాయం చేయాలని, కుటుంబానికి 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఏపీ వాలంటీర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు డిమాండ్ చేశారు. విజయవాడ లెనిన్ సెంటర్ నందు గౌతమి ఆత్మకు శాంతి చేకూరాలని, ఏపీ వలంటీర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల చేసిన నిరసనలో లంకా గోవిందరాజులు, రాష్ట్ర కార్యదర్శి జి మమత మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, ప్రకాష్ రావు పాలెం గ్రామానికి చెందిన వలంటీర్ బైఫా గౌతమి (24), గత ఆరు నెలల నుంచి గౌరవ వేతనం లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతూ, కుటుంబ అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్ అప్పు తీసుకోవడం తో తిరిగి కట్టలేక ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో దారి లేక అనంత లోకాలకు వెళ్ళిపోయిన వాలంటీర్ అయినటువంటి బైపా గౌతమికి నివాళులర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరా లని కోరుకుంటూ, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రేపు 17వ తారీఖున జరిగే క్యాబినెట్ మీటింగ్‌లోనే చర్చించి వాలంటీర్ వ్యవస్థకు న్యాయం చేయాలని, ఎన్నికల మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. దమ్ము రమేష్, పి.నరేష్, పి.రాజకుమార్, శిరీష, షైనీ, భాను, కె.రాజ్య లక్ష్మి, జహీరుదిన్, జి.దుందేశ్వరు, డి.శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో సాహిత్యం ఖాళీలను పూర్తి

- పెనుగొండ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-విజయవాడ: చరిత్రలో ఏర్పడిన ఖాళీలను సాహిత్యం పూర్తిచేస్తుందని అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. 35వ విజయవాడ పుస్తకమహోత్సవం తొమ్మిదో రోజు శుక్రవారం రామోజీరావు సాహిత్యవేదికపై మొదటి కార్యక్రమంగా డా. నక్కా విజయరామరాజు రచించిన 'మా హాస్టల్ కథలు' కథాసంపుటి ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొన్ని దశాబ్దాల క్రితం గుంటూరు మెడికల్ కాలేజీ చుట్టుపక్కల చిన్న ప్రాంతంలో జరిగిన సంఘటనలను రచయిత హృద్యంగా వర్ణించారన్నారు. తమ సొంత విషయాలను కూడా పాఠకులందరినీ ఆకట్టుకొనేలా రచించారన్నారు. ఒక గొప్ప రచయితకు ఉండాల్సిన రచనా నైపుణ్యాలు, వ్యక్తిత్వ పరిణితి ఈ రచయితకు ఉన్నాయని ఈ రచన నిరూపిస్తుందన్నారు. సభాధ్యక్షులు డా. కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ నక్కా విజయకుమార్ అనతికాలంలోనే తెలుగు పాఠకుల హృదయాలలో ముద్రవేసిన రచయితా ఎదిగారన్నారు.ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ హాస్టలు జీవితాన్ని ఎంతో హృద్యంగా, ఆకర్షణీయంగా వర్ణించిన ఈ రచన హాస్టల్లో చదవనివారిని అసూయాపరులని చేస్తుందన్నారు. ఆచార్య గద్దం విజయసారథి మాట్లాడుతూ చిన్నచిన్న పదాలతో సహజమైన నుడికారంతో పాఠకుల హృదయాలను మెలిపెట్టే భావాలను వెల్లడించడం రచయిత గొప్పదనం అన్నారు. మల్లవరపు ప్రభాకరరావు మాట్లాడుతూ హాస్టల్ నేపథ్యంగా ఆనాటి సామాజిక పరిస్థితులకు చక్కగా అద్దంపట్టాయనీ, అదే సమయంలో ఒక సార్వకాలనీత ఉంటుందంటున్నారు.నూకతోటి రవికుమార్ మనుషుల్లో మానసిక ఆర్ధత పెంచేందుకు, మానవీయ విలువలు పెంపొందించేందుకు నక్కా విజయరామరాజు కథలు ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో రచయితలు, పుస్తక అభిమానులు పాల్గొన్నారు.

ముఠాకార్మికుల పాతకూలీ రేట్లు కొనసాగించాలి

- సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు
- ముఠా కార్మిక సంఘాల జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : నగరంలోని కేదారేశ్వరపేట మ్యాంగో మార్కెట్‌లో ముఠా కార్మి కుల కూలీ రేట్లుకు సంబంధించిన పాత సాంప్రదా యాన్ని కొనసాగించాలని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కేదారే శ్వరపేట మ్యాంగో మార్కెట్‌లోని ముఠా కార్మికుల సంయుక్త సంఘాల జనరల్ బాడీ సమావేశం ఏఐటీయూసీ నాయకులు బోను చిన్న శ్రీరాములు, సీఐటీయూ నాయకులు ఎం సీతా రాములు అధ్యక్ష తన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్య దర్శి జి కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ నగరం లో కొన్ని దశాబ్దాలుగా మ్యాంగో మార్కెట్ ముఠా కార్మికులు, మేస్త్రీలు, పని ప్రదేశంలో దుర్గంధ వాసన వస్తున్నా, పని ఒత్తిడి ఉన్నా, ఇబ్బందులన్నీ పక్కనపెట్టి, యజమానులతోనూ అవినాభావంతో కొనసాగుతున్నారని కొనియాడారు. ముఠా కార్మికు లకు, యజమానులకు కూలి ఒప్పందాల విషయం లో పాత సాంప్రదాయం ప్రకా రం లారీ ఎగుమతికి, దిగుమతికి, ముఠా కూలి, హమాలీ ఉండేదని తెలిపారు. కొత్త సంవత్స రంలో కూలి ఒప్పందాల సమయం గడిచినందున, దీనికి భిన్నంగా యజమా నులు పాత సాంప్రదా యాన్ని అనుమతించకుండా, ఎగుమతికే ఒకే కూలి ఒప్పం దం చేసుకోవాలని కార్మికులతో ఒత్తిడిచేయటం మంచి సాంప్రదాయం కాదని, దిగుమతి కూలీకి కూడా పునరాలోచించా లన్నారు. గత ఒప్పంద సమయంలో యజమానులు, కార్మికులమధ్య సఖ్యత ఒప్పందాల తో రెండు కూలీలు, హమాలీ పద్ధతిని కొనసాగించు కున్నారని గుర్తు చేశారు. సీపీఎం జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ముఠా కార్మికు లకు పెరిగిన నిత్యవసర ధరలు, ఇతర ఖర్చుల భారాలను కూడా గమనించాలని కోరారు. పోరాడితే పోయేదేమీ లేదన్న కారల్‌మార్క్స్ సూత్రం ప్రకారం ముఠా కార్మి కులకు పోరాటాల చరిత్ర ఉందని, కమ్యూనిస్టు పార్టీల (సీపీఐ-సీపీఎం) అండ ఉందన్నారు. ముఠా కార్మికుల కూలీ రేట్లు పట్ల యజమానులు సహృద యంతో రెండు కూలీల హమాలి పాత ఒప్పంద పద్ధతిని అంగీకరించి, కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ నగరకార్యదర్శి మూలి సాంబ శివరావు, అధ్యక్షులు కెఆర్ఆంజనేయులు, ముఠా యూనియన్ కార్యదర్శి వియ్యపు నాగేశ్వరరావు, బత్తుల తిరుపతయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ సీహెచ్‌శ్రీనివాస్, ముట్టా యూనియన్ కార్యదర్శి నారాయణ, ముఠా కార్మిక సంఘాల సంయుక్త నాయకులు, కార్మికులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

మైనింగ్ ప్రాంతాల్లో ఆరోగ్య రథాలు

- గిరిజనులకు మెరుగైన వైద్యం
- వైద్య వాహనాలను ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర- విజయవాడ: మైనింగ్ అధికంగా జరిగే అరకు, పాడేరు ప్రాంతాల్లోని గిరిజన ప్రజ లకు వైద్య సేవలందించడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో ఆ సంస్థ కార్యాలయం తాడిగడపలో ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆరోగ్య రథం వాహనా లను మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ రెస్పాన్సిబి లిటీ స్కీమ్ కింద పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ బస్సులు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2017లో ఏపిఎం డీసీ ఆధ్వర్యంలో రూ.17 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామ న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఆరోగ్య రథాలను తీసుకువచ్చా మన్నారు. ఇప్పటికే ఏపీఎండీసీ ద్వారా ఆరోగ్య సేవలు, విద్యాలయాలు, ఇతర వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పుడు కోటి రూపాయల వ్యయంతో పూర్తి సాంకేతికత కలిగిన రెండు వాహనాలను ప్రజల ముందుకు తీసుకొచ్చామ న్నారు. వీటి ద్వారా ఆరోగ్య సేవలతో పాటు హెల్త్ చెకప్, కార్డియో, రక్త పరీక్షలు, ఈసీజీ తదితర సేవలు అందించటం జరుగుతుందన్నారు. 2019 -24 మధ్య కాలంలో రాష్ట్రంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్‌ను నాశనం చేసారన్నారు. ఈ వాహనంలో ఒక డాక్టర్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, డీఈవో, డ్రైవర్ మరియు ఫార్మసిస్ట్ ఉంటారు. వీరు ఉదయం నుంచి సాయంత్రం వరకు నెలలో 24 రోజుల పాటు ఆయా గ్రామాల్లో ఆరోగ్య సేవలు ప్రజలకు అందిస్తారు.

రూరల్‌లో ధ్వంసం.. సిటీలో సిద్ధం!

- విజయవాడలోనే కోడిపందేల బరుల ఏర్పాటు
- ఊర్మిళానగర్ ప్రాంతంలో ఇప్పటికే బరికి భూమి చదును
- మరోకటికి కసరత్తు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ఒకవైపు విజయ వాడ రూరల్ మండలంలో కోడిపందేల బరులను పోలీసు, రెవెన్యూ అధికారులు ధ్వంసం చేస్తుండగా మరోవైపు విజయవాడ సిటీలోనే బరులు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది సిటీలోనే కోడి పందేల నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా కొత్తగా పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఊర్మిళానగర్‌కు ఆనుకుని ఓ కన్వెన్షన్ సెంటర్ పక్కన భారీగా కోడి పందేల నిర్వహణకు బరులు రెడీ చేస్తున్నారు. అక్కడ ఇప్పటికే టెంట్లు ఏర్పాటుచేసుకుని భూమిని చదును చేసి బరులు సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా భవానీపురం పరిధిలోని ఒక ప్రైవేట్ మైదానంలో కూడా కోడి పందేల నిర్వ హణకు కసరత్తు చేస్తు న్నారు. ఇక్కడ కొన్నేళ్లుగా పథకం ప్రకారం ముందు ఎటువంటి అనుమతి లేదని ప్రచారం చేస్తారు. కానీ, సంక్రాంతి సంప్రదాయం పేరుతో భోగి రోజు ఉదయమే అన్ని ప్రాంతాల కంటే ముందుగానే ఇక్కడ కోడి పందేలు ప్రారంభిస్తారు. కోడి పందేల కన్నా పేకాట, గుండాట, ఇతర జూదాలు ఎక్కువగా నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత.

మరికొన్ని ప్రాంతాల్లోనూ...

విజయవాడ నగరంలోని రామలింగేశ్వనగర్, శివారులోని రామవరప్పాడు, ఎనికేపాడు, అంబాపురం వంద అడుగుల రోడ్డు వెంబడి, జక్కంపూడి నూతన హైవే పక్కన, కొత్తూరు తాడేపల్లి తదితర ప్రాంతాల్లో బరుల ఏర్పాటుకు నిర్వాహకులు రెడీ అవుతున్నారు. అధికారులు ఇప్పుడు ఎంత హడావుడి చేసినా భోగీ రోజు ఉదయం పందేలు ప్రారంభిస్తామని కొందరు ప్రచారం చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు పందెపు రాయుళ్లను ఆకర్షించేందుకు తమ ప్రచారం ముమ్మరంగా చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గురువారం పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి విస్తృతంగా తనిఖీలు చేసి మూడు ప్రాంతాల్లో కోడి పందేల బరుల కోసం సిద్ధం చేసిన భూమిని దున్నేశారు. శుక్రవారం కూడా కొన్ని ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు చేసి కోండి పందేలు చట్టవిరుద్ధం, నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మరి కొత్తగా నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న బరుల విషయంలో అధికారులు ఎలా స్పందిస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

నగరంలో చేనేత ప్రదర్శనకు విశేష ఆదరణ

-నేడు ఫ్యాషన్ షో

విశాలాంధ్ర-విజయవాడ: చేనేతదారుల సేవా కేంద్రం విజయవాడ, భారత ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చేనేత ప్రదర్శనకు విశేషమైన ఆదరణ లభిస్తోంది. నగరంలోని ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో చేనేత కార్మికులు మరియు చేనేత ఏజెన్సీల చేనేత ఉత్పత్తులు మరియు చేతివృత్తులవారి ఖాదీ ఉత్పత్తుల అమ్మకం కోసం "నిచ్ హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్‌పో-2024-25"ను రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత చేతుల మీదుగా ఈ నెల 8వ తేదీన ప్రారంభించారు. 11వ తేదీన వీవర్స్ సర్వీస్ సెంటర్ విజయవాడ ఫ్యాషన్ షోను నిర్వహిస్తున్నారు. భారతదేశం అంతటా వివిధ రాష్ట్రాల నుండి సాంప్రదాయ చేనేత చీరల చక్కదనం మరియు ఆకర్షణను ప్రదర్శిస్తుంది. గుంటూరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ విద్యార్థులు అద్భుతమైన ఫ్యాషన్ షోలో తమ సృజనాత్మకత, ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. సాంస్కృతిక నృత్యం ప్రదర్శిస్తారు. ఉప్పాడ జమ్దానీ సిల్క్ చీర, కాటన్ చీర, మంగళగిరి కాటన్ , ఆప్కో సిల్క్ చీర, చీరాల కుప్పడం సిల్క్ చీర, పెడన కలంకారీ కాటన్ చీర మరియు ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీకాళహస్తి పెన్ కలంకారీ చీర, మహారాష్ట్ర నుండి పైథానీ సిల్క్ చీర ఫ్యాషన్ షోలో ప్రదర్శించబడ్డాయి. వివిధ రాష్ట్రాల నుండి 20 మంది పాల్గొంటారు, మొత్తం 49 మంది చేనేత కార్మికులు, చేనేత సంఘాలు చేనేత ఏజెన్సీలు అలాగే ఆప్కో లేపాక్షి , తమిళనాడు కో-ఆప్టెక్స్ చేనేత సంస్థలు పాల్గొంటాయి.

రెండవ ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నీ ప్రారంభం

ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం వేదికగా ప్రపంచ చదరంగ సమాఖ్య, అఖిల భారత చదరంగ సమాఖ్య సౌజన్యంతో జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు 10 లక్షల నగదు బహుమతితో నిర్వహిస్తున్నటువంటి భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ 2వ ఇంటర్నేషనల్ బిలో 1800 ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్-2025 పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పోటీలకు ముఖ్య అతిథిగా విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్, టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ కే కాసిం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొదటి ఎత్తు వేసి పోటీలను ప్రారంభించారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఈ పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తారు.

అమరావతి రాజధానిలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయటం సంతోషకరం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అమరావతి రాజధానిలో తొలిసారి బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ముదావహం అని బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు, అఖిల భారతీయ కోలీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎల్ఎన్ రాజు తెలి పారు. శుక్రవారం చాంద్ కళ్యాణ మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కొరకు రాజధాని అమరావతిలో ఐదు ఎకరాలలో బీసీ స్టడీ సర్కిల్‌ను నిర్మిస్తామని నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని దీనివలన బీసీ విద్యార్థులకు ఈ స్టడీ సర్కిల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వానికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ఇన్వర్టర్‌లో అందుబాటులోకి తెచ్చినందుకు సీసీ కెమెరాలను త్వరలో ఏర్పాటు చేయనున్నందుకు బీసీ గురుకులాలను పూర్తి చేస్తున్నందుకు సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచిత వసతితో కూడిన శిక్షణ అందిస్తున్నందుకు తొలి తరం స్వాతంత్ర సమరయోధులు ఓబన్న రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

హైకోర్టు ధిక్కారణ పై హైకోర్టును ఆశ్రయిస్తాం

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: హైకోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తున్న తీరుపై హైకోర్టును ఆశ్రయిస్తున్నామని మజీద్ ఏ ఫైజ్ అధ్యక్షులు అష్రఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం యనమలకు దురులోని మజీద్ ఏ ఫైజ్ అధ్యక్షుడు అష్రాఫ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం యనమలకుదురులోని మాజిద్ ఏ ఫై జ్ పూర్తిగా తమ కమిటీకి బాధ్యతలు అప్పగిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో వక్ఫ్ బోర్డుకు సంబంధం లేదని ఆయన తెల్చి చెప్పారు కానీ స్థానికంగా ఉన్న కొంత మంది తమపై తమ కమిటీపై తన కుటుంబం పై దుష్ప్రచారం చేస్తున్నారని తీర్పు ఏ విధంగా వచ్చిందో అది వక్ఫ్ అధికారులకు తెలుసునన్నారు. మితిమీరిన అహంకారంతో గౌరవ హైకోర్టు తీర్పును సైతం దిక్కరిస్తూ కొంతమంది వ్యవహరిస్తున్న తీరుపై న్యాయస్థానం ఆశ్రయిస్తున్న ట్లుగా ఆయన తెలిపారు నవంబర్ 14న గౌరవ హైకోర్టు తమ కమిటీకి పూర్తిగా బాధ్యతలు అప్పజెప్తూ గతంలో ఉన్న తమ కమిటీ ఆధ్వర్యంలో యధా స్థానాన్ని కొనసాగించాలని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు అశ్రాఫ్. అప్పటి నుండి తాము మసీదు నిర్వహణ కోసం ఎదురుచూస్తున్న గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పును వక్ఫ్ అధికారులు అమలు చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రాంగోపాల్ థియేటర్ పున: ప్రారంభం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : గుణదలలోని రాంగోపాల్ థియేటర్ నేటి నుంచి రామ్స్ థియేటర్‌గా నగరవాసులకు వినోదాన్ని అందించనుందని థియేటర్ అధినేత యలమంచిలి రామ్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి పండుగ సందర్భంగా సరికొత్త సినిమాలతో రామ్ సినిమాస్ నగర వాసులను అలరించనుందని తెలి పారు. రామ్ సినిమాస్ రెండు స్క్రీన్ లతో, డిజిటల్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత 48 సంత్సరాలుగా విజయవాడలో రాం గోపాల్ థియేటర్‌గా అల్లరించిందని ఇక నుండి రామ్ సినిమాస్‌గా అందరి ముం దుకు వస్తుందన్నారు. థియేటర్‌లో విశాలమైన కార్ పార్కింగ్‌తో పాటు, స్కూటర్ పార్కింగ్ కూడా ఉందని అన్నారు. టికెట్స్ థియేటర్ తో పాటు బుక్ మై షో ద్వారా ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షులు కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్స్ థియేటర్స్‌ను కాపాడుకోవడమే నిర్మాతల లక్ష్యమని తెలిపారు. సామాన్య ప్రేక్షకులకు సింగిల్ స్క్రీన్ ద్వారా సినిమాలను తక్కువకే అందిస్తామని వివరించారు. విలేకరుల సమావేశంలో యలమంచిలి రాహుల్, యలమంచిలిరోహన్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం హయాంలో రహదారులకు మహర్దశ

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి స్వల్ప కాలంలోనే అభివృద్ధికి బాటలు వేస్తూ ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులను సైతం ఏర్పాటు చేస్తూ గ్రామాలను తీర్చిదిద్దుతుందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్లకుమార్ రాజా పేర్కొ న్నారు. మొవ్వమండలం అయ్యంకి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఆరు లక్షల రూపాయలతో మంజూ రైన బీసీ కాలనీలో అంతర్గత రహదారికి శుక్రవారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల పర్య వేక్షణలో కేంద్ర ప్రభుత్వ సహకారంతోకూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పలు రాష్ట్రాలకు ఆదర్శనీయ మని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ నాగనబోయిన సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఉప సర్పంచ్ రాజులపాటిసుబ్బారావు, పంచాయతీ రాజ్ ఏఈ వాసుదేవరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్య దర్శులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాసు, ఎంపిడిఓ జే విమాదేవి, ఈ.వో.పీ.ఆర్.డి. ఎం ఎస్ కే పరమాత్మ, పంచాయతీ కార్యదర్శి ప్రభు కుమార్, గ్రామాల్లోని నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే, మండల పార్టీ అధ్యక్షులను శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.

అంబరాన్నంటిని సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక ఫాదర్ బియాంకి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ప్రభుత్వ అదేశాల మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసిరంగు రంగుల రంగవల్లులు, సంక్రాంతి పాటలు పాడి, భోగి మంటలు, గంగిరెద్దుల సన్నాయి వాయిద్యాలు, ముత్యాల ముగ్గులు, గుమ్మడిపూలు, గొబ్బిళ్ళు, తదితర ఆనందోత్సాహాల సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని ఫాదర్ బియాంకి ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లీషు మీడియం ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అంజలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగాను ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయలతో నిర్వహించాలన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయులు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విండ్‌ఫ్రీ ఎయిర్ కండిషనర్లును విడుదల చేసిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిద్ర దశల ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేయడం ద్వారా రాత్రంతా ఆహ్లాదకరమైన నిద్రను ప్రోత్సహించ దానికి సామ్‌సంగ్ 'గుడ్ స్లీప్' మోడ్‌ను ప్రవేశపెట్టింది. వినియోగదారులు తమ ఎయిర్ కండిషనర్‌లను వారి గెలాక్సీ వాచ్ సిరీస్‌తో కనెక్ట్ చేయడానికి, వారు నిద్రలోకి జారుకున్నప్పుడు 'గుడ్ స్లీప్' స్వయంచాలకంగా పనిచేయటానికి వీలు కల్పిస్తుంది. 'గుడ్ స్లీప్'ను ప్రోత్సహించడానికి, సామ్‌సంగ్ ఒక ప్రత్యేక ఆఫర్‌ను ప్రవేశపెట్టింది. దీని ద్వారా వినియోగదారులు ఎంపిక చేసిన సామ్‌సంగ్ విండ్‌ఫ్రీ ఎయిర్ కండిషనర్‌లను కొనుగోలు చేయడంపై 42 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు.

శతాబ్ధి ఉత్సవానికి ముస్తాబైన "తాడంకి" పాఠశాల

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకి ఉన్నత పాఠశాలలో వేల మంది విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయి లో ఉన్న మేధావులు ను తీర్చి దిద్దిన పాఠశాల ఈ నెల 12 వ తేదీన శతాబ్ది ఉత్సవాలకు జరుపుకునేందుకు వడివడిగా ముస్తాబవుతు న్నది. 1915లో తాడంకి గ్రామానికి చెందిన అమ్మన మంచి వెంకటసుబ్బయ్య తాటాకు పాకలో పిల్లలకు చదువు చెప్పుతూ ఉండేవారని, ఆసమయంలో జమిందారులు, గ్రామంలోని రైతులు ద్వారా పది ఎకరాల సేకరించి 1921లో మూడు తాటాకు పాకలు రెండు రేకులు షెడ్లు తో పూర్తి స్థాయి పాఠశాల ప్రారంభ మైందని స్థానికులు చెబుతున్నారు. కాలక్రమేణ ఉయ్యూరు కేసిపి వారు మహిళా మండలి సభ్యులు, రోటరీ క్లబ్, ఇతర దాతలతో తరగతి గదులు గ్రంధాలయం, ప్రయోగశాల, క్రీడా పరికరాలు సమకూరాయి. అప్పట్లో చుట్టూ పక్కల ఉన్నత పాఠశాల లేకపోవడం తో కనుమూరు పామర్రు గురజాడ కపిలేశ్వరపురం పమిడిముక్కల చోరగూడి మేడూరు ఐనపూరు మర్రివాడ శాయిపురం గోపువానిపాలెం మంటాడ గ్రామాల నుంచి మైళ్ళ దూరం నడిచి వచ్చి విద్యార్థులు చదువుకున్నారు.ఆ సమయంలో జిల్లాలో సైన్స్ ప్రయోగశాల ఉన్న ఏకైక పాఠశాల ఇదేనని పూర్వపు విద్యార్థులు తెలిపారు.ఇటీవల సదరు పాఠశాల ప్రైమ్ మినిస్టర్స్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పథకానికి ఎంపికైం ది.1921 లో ప్రారంభమైన పాఠశాల 2021 కి వందేళ్ళు పూర్తి చేసుకుంది.ఆ సమయంలో కరోనా వైరస్ వల్ల ఉత్సవం చేయాలేక పోయామని అందరినీ సమీకరించి ఈ నెల 12వ తేదిన శతాబ్ది సంబరాలు చేయాలని శతాబ్ది కమిటి నిర్ణయం తీసుకుందని నిర్వాహకులు తెలిపారు.

కాలిఫోర్నియా బాదం వంటకంతో పంట కోత కాలాన్ని వేడుక జరుపుకోండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన బాదం అయిన కాలిఫోర్నియా బాదంలను చేర్చడం ద్వారా పండుగ విందుకు ఆరోగ్యకరమైన మలుపును అందిద్దాం. డ్రై ఫ్రూట్స్ రాజుగా, కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఆహార ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలు సహా 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పంట కాలంలో తయారుచేసే పొంగల్‌లో బాదం వంటి పోషకమైన పదార్థాలు ఉండేలా చూసుకుంటానని ప్రముఖ నటి శ్రియ శరణ్ పేర్కొన్నారు.